విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 9, మార్చి 2024

వైసీపీకి ప్రభుత్వానికి చీర, సారె పెట్టి ఇంటికి సాగనంపుదాం

- ఏపీ మహిళా సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి గౌని శారద

విశాలాంధ్ర- అనంతపురం రూరల్ : వైసీపీ ప్రభుత్వానికి చీర సారె కట్టి ఇంటికి పంపుదామని ఏపీ మహిళా సమాఖ్య రాప్తాడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గౌని శారద అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్ర వారం అనంతపురం రూరల్ మండలం ఐదుకల్లు సదాశివన్ కాలనీలో జెండా ఆవిష్కరించారు. గౌని శారద మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వైఎస్ జగన్ ఊరూ వాడలా తిరుగుతూ మేము అధికారంలోకి వస్తే పూర్తిగా మద్యపాన నిషేధం చేస్తామని చెప్పి ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా బెల్ట్ షాపులు విపరీతంగా పెరిగిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల సమయానికి రాష్ట్రంలో ఎక్కడా కూడా మద్యపానం లేకుండా పూర్తిగా నిషేధం ఇస్తామని చెప్పిన జగన్ నేడు రాష్ట్రంలో మద్యంపై కూడా రూ.వేల కోట్ల అప్పులు తీసుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. దేశంలో మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారు కానీ మన రాష్ట్రంలో మహిళా సాధికారత పూర్తి స్థాయిలో రిజర్వేషన్లు లేకుండా పోయా యన్నారు. పేరుకు మాత్రమే రాష్ట్రంలో మహిళా రక్షణ కోసం దిశా వంటి చట్టాలు ఉన్నాయి కానీ రాష్ట్రంలో రోజు రోజుకి ఎక్కడచూసినా మహిళలపై దాడులు, హత్యలు, మానభంగాలు జరుగుతున్నాయన్నారు. పూర్తి మద్యపానం నిషేధాన్ని అమలు చేసి ఎన్నికలకు రావాలని అదేవిధంగా రాష్ట్రంలో మహి ళలపై జరుగుతున్న దాడులు మానభంగాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహిళా నాయకులు నాగమ్మ, నాంచారమ్మ, దేవమ్మ, లక్ష్మీనరసమ్మ, అంజనమ్మ, చిట్టె మ్మ, ధనలక్ష్మి, మాధవి, హారతి, అనిత, మహాలక్ష్మి, సుధామణి, చిట్టి, తదితరులు పాల్గొన్నారు.

మీ స్వార్థం కోసం వైసీపీ రాజకీయాలు

-రక్తపు మరకలు ఎవరికి అంటాయి.. ఎవరు కేసుల్లో ఉన్నారు
-ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు

మీకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మరోసారి

విశాలాంధ్ర-రాప్తాడు : వైసీపీ నాయకులు మీ స్వార్థ ప్రయోజ నాల కోసం.. కక్షలు కార్పన్యాలు సృష్టించి.. ఎంతోమందిని బలి పశువులుగా మార్చారని... రక్తపుమరకలు ఎవరికి అంటు కున్నాయో జిల్లా ప్రజలకు బాగా తెలుసని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిని ఉద్దేశించి మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. . రాప్తాడు మండలం జి.కొత్తపల్లి గ్రామంలో కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింట తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. బీసీ డిక్లరేషన్ అంశాలను కూడా వివరించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ రాప్తాడులో అభివృద్ధి చేయడం మానేసి నిత్యం దందాలు భూకబ్జాలలో ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డితో పాటు ఆయన సోదరులు ఉన్నారని విమర్శించారు. తాము ఏదైనా మాట్లాడితే కుటుంబ చరిత్రల గురించి వక్రీకరిస్తూ మాట్లాడటం అలవాటైందని ఫైర్ అయ్యారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే రాప్తాడు నియోజకవర్గంలో నీరు పారిందన్న విషయం మర్చిపోవద్దని.. పైగా అది మీ గొప్పగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రక్త చరిత్రలు గురించి మాట్లాడే ముందు మీపై ఉన్న కేసుల గురించి తెలుసుకోవాలన్నారు. ఈ ఐదేళ్లు ఇలాంటి మాటలే మాట్లాడి పొద్దు గడిపారని అందుకే వచ్చే ఎన్నికల్లో మీకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మరోసారి వైసిపి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు ఈ విషయం బాగా తెలుసని అన్నారు. పరిటాల సునీత గ్రామంలో పర్యటన సందర్భంగా పలువురు వైసీపీ ముఖ్య నాయకులు టిడిపిలో చేరారు. మాజీ సర్పంచ్ పెద్ద పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నారాయణస్వామి, బాల కృష్ణా రెడ్డి, కేశవాచారి, బాబయ్య, భాస్కర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, శివారెడ్డి, చిన్న బాలిరెడ్డి, రవి, నెట్టికంటి, ఆదినారాయణ, వేణుగోపాల్, షామీర్, అశ్వర్థప్ప, నాగేంద్ర, నల్లప్ప, భాస్కర్‌రెడ్డి, పోతలయ్యతో పాటు సుమారు 25 కుటుంబాల వారు, గ్రామ, మండల నాయకుల ఆధ్వ ర్యంలో పార్టీలో చేరగా వీరికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానిం చారు. ఎమ్మెల్యే సోదరుల వల్ల ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటివారు పార్టీమారే ఆలోచనలో ఉన్నారని, పార్టీలోకి వచ్చిన వారందరికీ సముచిత స్థానం ఉంటుందన్నారు.

షర్మిలను కలిసిన ఎన్ఎస్‌యుఐ నాయకుడు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఎన్ఎస్ యుఐ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్య దర్శి రేగటి శివకృష్ణ శుక్ర వారం పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను కలిశారు. అనంతరం ఆయన విలేక రులతో మాట్లాడుతూ ఈసా రి ఉరవకొండ టికెట్ ఎవరికి ఇచ్చిన ఎన్ ఎస్‌యుఐ విద్యార్థి విభా గం స్వాగతించాలని, కష్టపడి పనిచేయాలని షర్మిల కోరినట్లు తెలిపారు. పార్టీ అధికారంలోకి వస్తే నామినేటెడ్ పోస్టులు ఎన్నో ఉన్నాయని అవి ఎన్ఎస్‌యుఐ విద్యార్థి నాయకులకు వాళ్ల స్థాయి తగ్గట్టు చూసి భర్తీ చేస్తాననని, మరో కొద్ది రోజుల్లో అభ్యర్థులను ప్రకటిస్తాను తెలిపినట్లు పేర్కొన్నారు.

రాష్ట్రంలో సుపరిపాలన..

విశాలాంధ్ర-కూడేరు: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమం, అభివృద్ధితో కూడిన సుపరిపాలన సాగుతోం దని ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త వై.శంకర్ నారాయణ అన్నారు. కూడేరు మండలం పి.నారాయణపురం గ్రామం లో సీసీ రోడ్డు నిర్మాణం కొరకు రూ.70 లక్షల వ్యయంతో చేపట్టిన పనులకు శుక్రవారం ఉరవకొండ నియోజకవర్గ వైస్సార్‌సీపీ సమన్వయ కర్త వై.విశ్వేశ్వరరెడ్డి, అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త శంకర్ నారాయణ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కోట్లాది రూపాయలు వెచ్చించి రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టు నిర్మించినట్లు తెలిపారు. మరోవైపు సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా సం క్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని చెప్పారు. అభివృద్ధికి కృషి చేస్తున్న వైసీపీకి అండగా నిలవాలని కోరారు.

మహిళలపై దాడులు, అత్యాచారాలు అరికట్టాలి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో శుక్రవారం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జానకి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు... ముందుగా జెండా ఆవిష్కరణ చేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎక్స్ఛేంజ్ సిఐ అన్నపూర్ణ హాజరయ్యారు. ఈ మేరకు సీఐ మాట్లాడుతూ లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందా మనువాద మెజార్టీ వాద రాజకీయాలను ప్రతిఘటిద్దామని నినదించారు. మహిళలపై జరుగుతున్న దాడు లను అత్యాచారాలను అరికట్టాలని తెలియజేశారు. అనంతరం మహిళా సమాఖ్య నగర గౌరవాధ్యక్షురాలు కమ్మక్కని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు కమ్మక్క, లక్ష్మీదేవి, పద్మావతి పాల్గొన్నారు.

డీఈఓబి.వరలక్ష్మికి సన్మానం

డీఈఓబి వరలక్ష్మిని సన్మానిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : నేటి మహిళ తానున్న రంగంలో అత్యున్నత స్థాయిలో రాణించాలి..నవ సమాజ స్థాపనలో సమాజ పురోభివృద్ధిలో మహిళ స్థానం గొప్పదని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అభిప్రాయపడుతూ శుక్రవారం అనంతపురం జిల్లా శాఖ విద్యాశాఖ అధికారి బి.వరలక్ష్మి ని అంతర్జా తీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఘనం గా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్.రమణారెడ్డి, ఎస్.రామాంజనేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సూర్యుడు,రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్స్ సూర్యనారాయణ గౌడ్, సురేష్ కుమార్, జిల్లాసీపీఎస్ కన్వీనర్ రవి పాల్గొన్నారు.

ఏపిసియూ ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం జాతీయ సేవాపథకం వర్సిటీ ట్రాన్సిట్ క్యాంపస్ -11, బళ్లారి రోడ్‌లో మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.ఎ. కోరీ మహిళా దినోత్సవం సందర్భంగా అందరికీ శు భాకాంక్షలు తెలిపారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ గరికిపాటి గురజాడ స్వాగత ప్రసంగంతో కార్యక్రమం ప్రారంభమైంది. రాజనీతి శాస్త్ర విభాగం ప్రొఫెసర్ సి.షీలారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వివిధ రంగాల్లోకి అడుగుపెట్టే సమయంలో స్త్రీల ఓర్పు ప్రాము ఖ్యత వివరించారు. ప్రతి మహిళ ఇప్పుడు ఉన్న స్థితిలో ఉండటానికి వివిధ స్థాయి ల్లో పోరాటాన్ని చేశారు అన్నారు. విశ్వవిద్యాలయంలో సేవా సిబ్బంది కృషిని, వారి పాత్రను గుర్తించడానికి, వారికి సన్మానం చేశారు.

మహిళామణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు

మహిళలను గౌరవించుకుందాం : ఎస్పీ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లాలోని అన్ని వర్గాల మహిళామణులకు ఎస్పీ శ్రీ కేకేఎన్ అన్బురాజన్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభా కాంక్షలు తెలియజేశారు. "అమ్మ, సోదరి, భార్య.. ఇలా ఎన్నో రూపాల్లో ప్రేమను పంచే మహిళను గౌరవిద్దాం. ఆమెకు ఏ కష్టం రాకుండా కాపాడు కుందాం" అని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. అక్క, చెల్లెమ్మలు అన్ని రంగాల్లో పురోగతి, స్వయం సమృద్ధి సాధించాలని ఎస్పీ కాంక్షించారు.

20 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని మురడి గ్రామా నికి 20 కుటుంబాలు శుక్రవారం వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. రాయదుర్గం పట్టణంలోని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు స్వగృహంలో పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కండువాలు వేసి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ నాయ కులు హనుమంత్‌రెడ్డి, మురుడి గంగాధర, వెంకట్‌రెడ్డి, పరంధామ తదితరులు పాల్గొన్నారు.

గ్రానైట్ క్వారీలో ప్రమాదం..
- మహిళ దుర్మరణం

విశాలాంధ్ర లేపాక్షి : యాజమాన్యం నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలైన ఘటన లేపాక్షి మండలంలోని బయన్నపల్లి లో చోటు చేసుకుంది. గ్రామ సమీపంలో వున్న గ్రానైట్ క్వారీ లో బ్లాస్టింగి వంట చేసే మహిళ మృతి చెందింది. ఎస్ఐ గోపి తెలిపిన వివరాలు.. మామిడి మాకులపల్లి గ్రామానికి చెందిన కిష్టమ్మ(58) ఎప్పటి లాగే క్వారీలో పనిచేసే వారికి వంట చేయడానికి ఉదయం వెళ్లింది. రేకుల షెడ్డులో వంటకు సంబంధించి పనులు చేసుకుంటున్న సమయంలో క్వారీలో బ్లాస్టింగ్ చేసారు. ఆ బ్లాస్టింగ్లో ఒక పెద్ద క్వారీలో నుంచి రేకుల షెడ్డుపై పడి వంటమనిషి తలమీద పడగా ఆమె అక్కడిక్కడే మృతి చెందింది. పక్కన వున్న వాళ్లు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతిరాలి భర్త 8 సంవత్సరాల క్రితం మృతి చెందగా ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.. ఎస్ఐకేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

వైభవంగా శివరాత్రి వేడుకలు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గంలో శైవక్షేత్రాలు శివన్నా మస్మరణతో మారుమోగాయి. క్యూలైన్లలో బారులు తీరి భోళాశంకరుడికి అభిషే కాలు నిర్వహించుకున్నారు. జరట్ల రాంపురం గ్రామంలో వెలిసిన రామలింగేశ్వర స్వామిని, ఉరవకొండ కొండపై వెలసిన బదే సోమప్ప ఆలయాన్ని, గవి మఠంలో ఈశ్వరుని ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి....

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన జంబు కేశ్వరాలయం, నీలకంటేశ్వరాలయం, నాగలింగేశ్వరాలయం, గట్టిమల్లప్ప ఆలయం తదితర శివాలయాల్లోనూ జలాభిషేకం, భస్మాభిషేకం, రుద్రాభిషేకం, పంచామృతా భిషేకం, బిల్వాభిషేకం, పుష్పఅలంకరణ, మహామంగళ హారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీటీపీ రోడ్డులోని నాగలింగేశ్వరాలయంలో భక్తులు ధ్వజస్తంభ స్థాపన, పుష్పాలంకరణ పూజలు చేశారు.

గవిసిద్దేశ్వరాలయంలో ..

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: హెచ్.సిద్దాపురం గ్రామ సమీపాన ఉన్న కొండల్లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గవిసిద్దేశ్వ రాలయంలో శుక్రవారం మహాశివరాత్రి పూజలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ఉదయాన్నే గంగాభిషేకం, రుద్రాభి షేకం, భస్మామిషేకం, పుష్పఅలంకరణ, నిర్వహించారు. డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ ప్రసాద్‌బాబు, ఎస్సై గురు ప్రసాద్‌రెడ్డి ఆధ్వ ర్యంలో బందోబస్తు నిర్వహించారు.

రాప్తాడు మండలంలో..

విశాలాంధ్ర-రాప్తాడు: మండల కేంద్రంలోని ఇటుకులపల్లయ్య స్వామి వారిని ఫలపుష్పాలతో అలంకరించి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పలు శివాలయాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

జిల్లా ప్రజలకు ఎస్పీ శివరాత్రి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంతపురం జిల్లా ప్రజలందరికీ ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇం టిల్లిపాదీ సుఖసంతోషాలతో శివరాత్రి పర్వదినాన్ని జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. జాగరణ, శివ పార్వతుల కళ్యాణం, తదితర వేడుకల నేపథ్యం లో జిల్లా వ్యాప్తంగా శైవ దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు చేపట్టారు. మహా శివరాత్రి ఉత్సవాలు జరిగే దేవాలయాలు, ప్రదేశాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశారు. గస్తీ పెంచారు. అనుమానితులను చెక్ చేయనున్నారు.

పామిడిలో మహాశివరాత్రి ఉత్సవాలు...

విశాలాంధ్ర- పామిడి: పామిడి పట్టణంలో శ్రీ భోగేశ్వర దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా స్వామి అమ్మవార్ల దర్శనానికి తెల్లవారుజాము నుంచే భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు. శివనామస్మరణతో శ్రీ భోగేశ్వర ఆలయం మారుమ్రోగుతోంది. రాత్రి 8 గంటల స్వామివారు గ్రామోత్సవంపై భక్తులకు దర్శన మివ్వనున్నారు. నాట్యాలు, భజనలు, ఉంటాయని ఆలయ ఈవో కృష్ణయ్య, ఆలయ కమిటీ చైర్మన్ మురళీధర్ గుప్తా తెలిపారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు

విశాలాంధ్ర-ఆత్మకూరు: చంద్రబాబు సీఎం అయితేనే ఏపీ భవి ష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని టీడీపీ మండల ఇన్‌చార్జి ధర్మవరపు బాలాజీ అన్నారు. సింగంపల్లి గ్రామంలో శుక్రవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో అన్నివర్గాలకు లబ్ధి చేకూరు తుందన్నారు. పరిటాల సునీతను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, మాజీ కన్వీనర్లు మనోరంజని వెంకట నారాయణ, పిల్లల వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా

నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమ్మినేని సురేంద్రబాబు

విశాలాంధ్ర-శెట్టూరు: కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలో ములకలేడు గ్రామంలో కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మీరందరూ కలిసికట్టుగా పనిచేసే విజయానికి కృషిచేయలని తెలియజేశారు. ఒక్కసారి ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా అని అన్నాడు. తెలుగుదేశం పార్టీ మొదటిగా ప్రకటించిన మేనిఫెస్టోను వివరిస్తూ ఓటును అభ్యర్థించారు. భవిష్యత్తులో కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 114 చెరువులకు రెండున్న రేళ్లలో కృష్ణాజలాలను మళ్లించ డానికి కృషిచేసి తన ఎజెండాను పూర్తి చేస్తారని భరోసా ఇచ్చారు.. టీడీపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టో 100% అమలు చేస్తూ నియోజకవర్గంలో తాను కూడా సొంతంగా ఒక మేనిఫెస్టోని తయారుచేసి ప్రజల మన్ననలు పొందుతారని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు నాయకు లతో పాటు ప్రజలతో మమేకమై పని చేస్తారని.. తాను చూపించే అభివృద్ధి నినా దాన్ని చూసి తర్వాత ఐదేళ్లకు ఓటు అడుగుతారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనియల్ తిప్పేస్వామి రామ్మోహన్ చౌదరి, మోరేపల్లి మల్లికార్జున, ఎంపీటీసీ జీఎల్ లింగప్ప, మాజీ జెడ్పిటిసి కవిత గురు ప్రసాద్, నగేష్‌యాదవ్, మాజీ సర్పంచ్ ఐదు కళ్ళు రామాంజనేయులు, రామరాజు, సర్పంచ్ కుమార్ కుబేర్ యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సింహులు సురేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకుందాం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : 2024 ఎన్నికల్లో కళ్యాణదుర్గం నియోజకవర్గం లో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్యను అత్యధిక మెజారిటీగా గెలిపించుకుందామని వైసీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య పిలుపునిచ్చారు. నియోజక వర్గ పరిశీలకుడు ఎంఆర్‌సి రెడ్డితో కలిసి స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య క్యాంపు ఆఫీసులో మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. కొద్దిరోజులుగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అభ్యర్థిని మార్చుతారంటూ సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరుగు తుందని ఇది వాస్తవం కాదన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాలుగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తమ అభ్యర్థులను విజయపతాన నిలుపుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జనాన్ని, జగన్ ను నమ్ముకొని ముందుకు సాగుతున్నానని తన విజయం నల్లేరు మీద నడకని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల సమావేశం ఈనెల 9న కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్‌లో నిర్వహిస్తున్నా మని, జిల్లా ఇన్చార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరవుతున్నారని కార్యకర్తలు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు.

దళితులకు టీడీపీ అండ దండ
- శింగనమల టీడీపీ అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ

విశాలాంధ్ర-శింగనమల : ఇటీవల టీడీపీ నాయకుడు ముంటిమడుగు కేశవరెడ్డి ఇంట్లో జరిగిన విషయం గురించి దళిత సంఘాల నాయకులు ఆరోపణలు చేయకుండా సహకరించాలని తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు తాను పనిచేస్తున్నానని టీడీపీ ఒక కుటుంబం లాంటిదని అలాంటప్పుడు అంతర్గతంగా కొన్ని విభేదాలు ఉంటాయని ఆ సమయంలో టిడిపి నాయకులు దిశబ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఆలం నర్సా నాయుడు పై ఆరోపణలు చేయడంమంచిది కాదని శింగనమల నియోజవర్గ టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండారు శ్రావణి శ్రీ పత్రికా ప్రకటన విడుదల చేశారు. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని బీసీ ఎస్సీ ఎస్టీ లు అందరికీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీలు అధికారంలోకి రావడం ఖాయమన్నారు. శింగనమల నియోజవర్గంలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజలందరూ కలిసి సమిష్టిగా పనిచేసి శింగనమలలో టీడీపీ జెండా ఎగర వేయ దంతో పాటు రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ సాయి శక్తులా సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి రాజకీయ పార్టీలో అంతర్గతగొడవలుంటాయని అన్నీ సరిదిద్దుకుంటామని తెలిపారు. దళిత సంఘాల నాయకులు సోషల్ మీడియా ద్వారా టిడిపి నాయకులపై విమర్శిస్తు న్నారని వాటిని మానుకోవాలని సూచించారు.

హరిజన హాస్టల్ స్థలాన్ని పరిరక్షించాలి
- 11న చలో కలెక్టరేట్

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండలోని శ్రీ గాంధీ హరిజన హాస్టల్ స్థలాన్ని పరిరక్షించి, వెబ్ లైన్లో 1941 నుండి 2008 వరకు ఎలాగైతే ఉందో అదేవిధంగా ఆన్‌లైన్‌లో పొందుపరచాలని, కోరుతూ ఈనెల 11వ తేదీన కలెక్టరేట్ ఎదుట వంట వార్పు కార్యక్రమాలతో నిరసన తెలుపుతున్నట్లు శ్రీ గాంధీ హరిజన హాస్టల్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం వజ్రకరూరులో కరపత్రాలు విడుదల చేశారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎస్సీల అభివృద్ధి కోసం ఆ స్థలాన్ని కేటాయించాలనే ఉద్దేశంతో గత ఆరు సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్న తహసీల్దార్లు, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్లు పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. కమిటీ సభ్యులు మీసుగ గోపాల్, లతవరం చంద్ర శేఖర్, బెంజిమెన్, కోళ్ల ఏసన్న, రవీంద్ర పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 9, మార్చి 2024

జగన్ ప్రజలకేం న్యాయం చేస్తాడు…

– టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

విశాలాంధ్ర, కదిరి.. తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని జగన్ రాష్ట్ర ప్రజలకేమి న్యాయం చేస్తారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. శుక్రవారం టీడీపీ ఇంచార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ అధ్యక్షతన జరిగిన శంఖారావం బహిరంగ సభలో నారా లోకేష్ మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ జనసేన కూటమితో అధికారం చేపట్టడం ఖాయమన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తర్వాత రాష్ట్ర అభివృద్ధి ఇరవై ఏళ్ళు వెనకబడి పోయిందన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చాక 120 సంక్షేమ పథకాలు రద్దు చేసారని విమర్శించారు. జగన్ ఎక్కడ సభలు ఏర్పాటు చేసిన చంద్రబాబు, పవన్ భజనలు చేస్తూ కాలయాపన చేస్తుంటారన్నారు.జగన్ బాబాయ్ వివేకానంద రెడ్డిని జగన్ ఆయన అనచరులే చంపారని మరో చెల్లి సునీత బహిరంగ చెబుతున్న జగన్ నోరు మెదపడం లేదన్నారు. మహిళల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పదే పదే చెప్పుకొనే జగన్ తల్లికి చెల్లికి అన్యాయం చేసిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు.చంద్రబాబు ను అక్రమ అరెస్ట్ చేసిన సమయంలో అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని పవన్ కళ్యాణ్ నీకు నేనున్నాంటూ భరోసా ఇచ్చారాని తెలిపారు. రాష్ట్రంలో నాసిరకం(జె బ్రాండ్) మద్యాన్ని అమ్ముతూ ప్రజలను అనారోగ్యానికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరువుకు నిలయమైన ఉమ్మడి అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమ స్థాపించి 50వేల మందికి ఉపాధి కల్పించి, హంద్రీ నీవా ద్వారా వేల ఎకరాలకు సాగు నీరు అందించిన ఘనత చంద్రబాబుదన్నారు.2014-2019 కాలంలో లక్ష 30 వేల ఎకరాలకు డ్రిప్ పరికరాలు అందించి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే కాకుండ రెండు వేల కోట్ల రూపాయలు ఇన్పుట్ సబ్సిడీగా ఇచ్చామన్నారు.స్థానిక ప్రజాప్రతినిధి సోలార్ ప్రాజెక్టులో కోట్లాది రూపాయలు దోచుకొన్నారన్నారు. ఈయనకు పాలన కంటే పర్సంటేజ్ ముఖ్యమన్నారు.టిడిపి అధికారం చేపట్టగానే అర్హులందరికీ సూపర్ సిక్స్ పథకాలను అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ భాష, ఆరు మండలాల నుండి టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ సమావేశం..

విశాలాంధ్ర-రొళ్ల: మాజీ మంత్రి మాజీ ఏపీసీసీ అధ్యక్షులు ప్రస్తుత సిడబ్ల్యూసి సభ్యులు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరా రెడ్డి ఆదేశాల మేరకు నేడు ఉదయం 10 గంటలకు రొళ్ళ స్థానిక లక్ష్మీ నరసింహ స్వామి కమ్యూనిటీ భవనంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు విస్తృత సమావేశం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ గౌడప్ప తెలిపారు. సమావేశానికి సత్యసాయి జిల్లా అధ్యక్షుడు మడకశిర కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కే.సుధాకర్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి హాజరవుతారని తెలిపారు

సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందించడమే వైకాపా లక్ష్యం

విశాలాంధ్ర,కదిరి. సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందించడమే వైకాపా లక్ష్యమని ఎమ్మెల్యే అభ్యర్థి.బి ఎస్ మక్బూల్ తెలిపారు. శుక్రవారం కదిరి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో ఇర్ఫాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడుతూ మేం చేస్తున్న ఎన్నికల ప్రచారంలో జన ప్రభంజనం కనిపిస్తుంటే లోకేష్ శంఖారావం సభ వెలవెల బోయిందన్నారు. టీడీపీ పాలనలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు.రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని పంచిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మహ మ్మద్ షాకీర్, రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, మాజీ రాష్ట్ర కార్య దర్శి వజ్రభాస్కర్‌రెడ్డి, పట్టణధ్యక్షులు జిలాన్ భాష, వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు పరికి సాదిక్‌భాష, లింగాల లోకేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

మహిళలు నేడు అన్ని రంగాల్లో ముందంజ

విశాలాంధ్ర ధర్మవరం:: మహిళలు నేడు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, వారి సేవలే నేటి సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, మానవతా సంస్థ అధ్యక్షులు తల్లం నారాయణ మూర్తి తెలిపారు. శుక్రవారం మానవతా సంస్థ పట్టణంలోని సాయి నగర్‌లో గల అర్బన్ హెల్త్ సెంటర్లో మహిళా డాక్టర్లు అయినా డాక్టర్ శ్వేత, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ శ్రావణి, డాక్టర్ సాయి చంద్రిక, హెల్త్ కమ్యూనిటీ ఆర్గనైజర్స్ సునీత, జ్యోతి, పారిశుద్ధ్య కార్మికురాలు ముత్యాలమ్మ, సేవా కార్యకర్త కళావతి లను అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం అధ్యక్షులు నారాయణ మూర్తి, కార్యదర్శి చిన్నప్ప మాట్లాడుతూ ప్రతి మహిళ అమ్మగా కుటుంబంలో అందరికీ తన సేవలు అందిస్తుందని, తల్లిగా, చెల్లిగా, అక్కగా, అందరికీ ప్రేమను పంచుతుందని, అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జింక చిన్నప్ప సహాయ కార్యదర్శి మంజునాథ్, డైరెక్టర్లు జగ్గా వేణుగోపాల్, రామకృష్ణ, సాయి ప్రసాద్, నరసింహారెడ్డి, నాగభూషణం, వెంకటేశ్వర్లు, అన్న లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కాకతీయ విద్యానికేతన్‌లో..

విశాలాంధ్ర ధర్మవరం:: పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కరెస్పాండెంట్ నిర్మల జయ చంద్రారెడ్డి, డైరెక్టర్ పద్మ సూర్య ప్రకాష్‌రెడ్డి, పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల తల్లులతో ఘనంగా జరుపుకున్నారు. తదుపరి అందరూ కలిసి కేక్‌కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం నిర్మలాదేవి పద్మ మాట్లాడుతూ మహిళలు మరింతగా రాణించి దేశానికి పేరు ప్రతిష్టలు తేవాలని పిలుపునిచ్చారు. తదుపరి ఉపాధ్యాయినులు, విద్యార్థిని విద్యార్థుల తల్లులకు వేరు వేరుగా పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు.

చట్ట సభల్లో మరింత అడుగుపెట్టాలి..

విశాలాంధ్ర ధర్మవరం:: చట్ట సభల్లో ఆదివాలు మరింత అడుగు పెట్టి దేశ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడపాలని పాఠశాల చైర్మన్ రిజ్వాన్ భాషా తెలిపారు. రేగాటిపల్లి రోడ్డు నందుగల విశ్వ భారతి స్కూల్లో మహిళా ఉపాధ్యాయులు కేకు కట్ చేసి, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం రిజ్వాన్ భాషా మాట్లాడుతూ మహిళ ఎక్కడ గౌరవింప పడుతుందో అక్కడ అభివృద్ధి అనేది జరుగుతుందని తెలిపారు. మహిళలు హక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పసుపు కుంకుమ చీర పంపిణీ

విశాలాంధ్ర-పెనుకొండ: మహిళా దినోత్సవ సందర్భంగా 1000 మంది మహిళలకు పసుపు,కుంకుమ తో పాటు చీరల పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ శుక్రవారం పెనుకొండ పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో పంపిణీ చేశారు. మహిళా సాధికారత అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదనిఅదే విదంగా తెలుగుదేశం పార్టీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలో మహిళా దినోత్సవం సందర్భంగా 'కలలకు రెక్కలు ' పథకం గురించి వివరించారు.

గిరిజన బాలికల పాఠశాలలో ..

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు శివరామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు, వైయస్సార్సీపి రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీ నాగరాజు పాల్గొని మహిళల ఉద్దేశించి ప్రసంగించారు. మహిళలు అన్ని రంగాలలోనూ పోటీపడి ఎదగాల్సిన అవసరం ఉన్నదని, చరిత్ర లో నిలిచిన గొప్ప మహిళా మణులు సావిత్రిబాయి పూలే రాణి రుద్రమదేవి ఇందిరాగాంధీ, ద్రౌపతి ముర్మ వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్ళాలన్నారు. గురుకుల పాఠశాల నుంచి పరీక్షా కేంద్రాలకు వెళ్లడానికి ఆటో చార్జీల కోసం 2 వేల రూపాయలను వితరణ చేశారు.

ఆర్డీటీ ఆధ్వర్యంలో..

విశాలాంధ్ర-ఎన్‌పి కుంట: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆర్ డి టీ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌లో మహిళా దినోత్సవం ఆర్‌డిటీ పాఠశాలలో మహిళలు నిర్వహించారు. ఆర్‌డిటీ సిబ్బంది మాట్లాడుతూ మహిళలు ప్రతిరంగంలో మహిళ ముందడుగు వేయడం శుభ సూచకం అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజినమ్మ, ఆర్డీ శాంతమ్మ, ఆర్‌వైడిటి ధనలక్ష్మి, ఏటిఎల్: కృష్ణ పాల్గొన్నారు

మహిళ సాధికారతే ధ్యేయం

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలో శుక్రవారం 4 వ వార్డులో కౌన్సిలర్ తయుబ్ ఆధ్వర్యంలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమం సందర్భంగా స్థానిక మహిళలతో కలసి కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, వైసీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కే.వి.ఉషాశ్రీచరణ్ నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్ మహిళలకు వైఎస్ఆర్ చేయూత, అమ్మఒడి, ఆసరా, కళ్యాణమస్తు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చి మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తున్నారని ఆయన్ను మళ్లీ సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చైర్మన్ ఉమర్ ఫరూక్ వైస్ చైర్మన్ సునీల్ కౌన్సిలర్లు సుధాకర్‌రెడ్డి, వైశ్యాలి జయశంకర్‌రెడ్డి, సద్దాం, శ్రీరాములు, బాబు, కన్వీనర్ నరసింహులు, జేఏసీ కన్వీనర్ రాము, కొండల రాయుడు పాల్గొన్నారు.

గిరిజన జనగర్జన విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పుట్టపర్తి: శ్రీ సత్య సాయి జిల్లా వైసిపి గిరిజన జన గర్జన విజయవంతం చేయాలని వైసీపీ ఎస్టీ రాయలసీమ జోనల్ ఇంచార్జ్ దుంగావత్ రమేష్ నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం వైసిపి పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ మార్చి 10వ తేదీ ఆదివారం వైసిపి కార్యాలయం ముందు భాగంలో గిరిజన జన గర్జన సభ ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు సభ ఏర్పాటు చేశామని, జిల్లాలో ఏడుగురు ఎమ్మెల్యేలను ఒక ఎంపీ సీటును గెలిపించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కానుక ఇవ్వాలనే లక్ష్యంతో గిరిజనులు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో వైసిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు తిరుపాల్ నాయక్, ఏపీ ఎస్టి విభాగం రాష్ట్ర కార్యదర్శి గిరిధర్ నాయక్, ముదిగుబ్బ జడ్పిటిసి సేవే నాయక్, కుళ్లాయప్ప నాయక్, శ్రీనివాసులు నాయక్ పాల్గొన్నారు.

నాట్య చారినికి సన్మానం..

విశాలాంధ్ర ధర్మవరం:: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల బాబు బాలాజీ, కమలా బాలాజీల చిన్న కుమార్తె అయిన డి.రామ లాలిత్య నాట్య చారినికి బిజెపి నాయకులు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా సత్కరించారు. బిజెపి పట్టణ అధ్యక్షులు డిష్ రాజు, గొట్లురుచంద్ర, అరవింద్ రెడ్డి మాట్లాడుతూ రామ లాలీత్య తన మూడవ ఏటనే కాలికి గజ్జలు కట్టి ఇప్పటివరకు దేశంలోని అన్ని రాష్ట్రాలలో వేల ప్రదర్శనలు ఇచ్చి గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌తో పాటు 12 జాతీయ అంతర్జాతీయ రికార్డులను కైవసం చేసుకున్నదని తెలిపారు. నాట్య మయూరి, సత్యభామ, నాట్య హంస, నాట్య కళామణి, నృత్య మీనాక్షి లాంటి 21 బిరుదులు మన ధర్మవరం అమ్మాయి కైవసం చేసుకోవడం, యూట్యూబ్ ఛానల్‌లో నటించి, ఉత్తమ నటి, ఉత్తమ దర్శకురాలు, ఉత్తమ కొరియోగ్రఫీ అవార్డులను సాధించడం, ధర్మవరంకే మంచి గుర్తింపు తేవడం జరిగిందన్నారు. దీంతోపాటు నాగనాట్య నంది, సంక్రాంతి నంది, ఆదిత్య నందిలాంటి నంది బహుమతులు కూడా సాధించడం జరిగిందన్నారు. శివుడు,, రాముడు, కృష్ణుడు, అన్నమయ్య, రామదాసు, మహిషాసురుడు లాంటి ఎన్నో పురుష పాత్రను కూడా పోషించి అవార్డులు కైవసం చేసుకోవడం జిల్లాకే ఖ్యాతిని తెచ్చి పెట్టిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. బీజేపీ నాయకులు రాప్తాడు రాము, హరి, నారాయణ స్వామి పాల్గొన్నారు.

అన్నదానం పరబ్రహ్మ స్వరూపం..

విశాలాంధ్ర ధర్మవరం:: అన్నదానం పరబ్రహ్మ స్వరూపమని వి ఎస్‌వి ఫౌండేషన్ ప్రతినిధులు వెంకటనారాయణ, వేణుగోపాల్, పాలగిరి శ్రీధర్, రవికుమార్, నవీన్ తెలిపారు. ఇందులో భాగంగా మహాశివరాత్రి సందర్భంగా పట్టణములోని శివానగర్లో గల బచ్చు నాగంపల్లి శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో రథోత్సవం సందర్భంగా 1000 మంది దాకా వన్టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం చేతులమీదుగా అన్నదానం చేశామని చెప్పారు.

మున్సిపల్ చైర్మన్కు సన్మానం:: పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మీను యువర్ ఫౌండేషన్ ప్రతినిధులు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్‌గా పట్టణంలో మహిళలు పురుషులతో సమానంగా ఎదగడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర,కార్యదర్శి జయరాం, ఉపాధ్యక్షులు సుకుమార్, కోశాధికారి నాగేంద్ర, పోలా ప్రభాకర్, వైకె శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, ఓ వి. ప్రసాద్, మల్లికార్జున, చాంద్ బాషా, డాక్టర్ సుబ్బారావ పాల్గొన్నారు.

సేవా దృక్పతాన్ని అలవర్చుకోవాలి

విశాలాంధ్ర ధర్మవరం: ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని శ్రీ సత్య సాయి సేవా సమితి నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నారాయణ సేవలో భాగంగా 220 మంది రోగులకు సహాయకులకు భోజనపు ప్యాకెట్లను పంపిణీ చేశారు. గర్భిణులకు ప్రత్యేకంగా స్వీట్లు పంపిణీ చేశారు. దాతలుగా కీర్తిశేషులు పుత్త రఘురాములు వ్యవహరించారని, వారికి సత్యసాయి సేవాసమితి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నజీర్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి వారు రోగులకు చేస్తున్న సేవలు మరువలేనివని అన్నారు. కార్యక్రమంలో 21 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

సమానత వైపు మహిళలు..



విశాలాంధ్ర ధర్మవరం:: సమిష్టిగా... సమానత్వం వైపు మహిళలు ఉంటే మరింత పురోగతిని సాధించవచ్చునని స్పందన హాస్పిటల్ డాక్టర్ సోనియా తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మాట్లాడుతూ సామాజికంగా, రాజకీయాల్లోనూ, ఆర్థిక రంగంలోనూ మహిళలు ఇంకను ముందంజు వేయాలని తెలిపారు. అసమానతలపై అవ గాహన పెంచేందుకు, ధర్నాలు నిరసనలు నిర్వహించడం ఈ దినోత్సవం వెనుక ఉన్న కారణమని తెలిపారు. మహిళ తల్లిగా లాలిస్తుంది అని, చెల్లిగా, అక్కగా తోడు ఉంటుంది అని, భార్యగా భర్తకు ఉంటూ, దాసిలా పనిచేస్తుందని, సర్వం త్యాగం చేస్తుందని అంతటి గొప్ప మహిళకు మనసారా మనమందరం ధన్యవాదాలు తెలుపవలసిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి మహిళ సంతోషమే ఆ కుటుంబంపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మార్చి 8వ తేదీన మహిళలకు ప్రత్యేక రోజుగా గుర్తిస్తున్నారని తెలిపారు. మహిళలకు అన్ని హక్కులు పూర్తి దశలో కల్పించినప్పుడే, రాష్ట్రము, సమాజము, దేశం అభివృద్ధి బాటలో నడుస్తుందని, నేడు పురుషులతో పాటు మహిళలు సత్తా చాటుతున్నారని తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

మార్మోగిన హరహర మహాదేవ నామస్మరణ

ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణోత్సం

విశాలాంధ్ర ధర్మవరం:: పట్టణంలోని కదిరి గేట్ సంజయ్ నగర్ వద్ద గల శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సమేత గోవింద మాంబ కళ్యాణోత్సవ వేడుకలు ఆలయ అభివృద్ధి కమిటీ, అర్చకులు, భక్తాదులు దాతల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. తొలుత స్వామివారికి సుప్రభాత సేవ, మహా అభిషేకం, అలంకరణ అర్చకులు నిర్వహించారు. తదుపరి వీరబ్రహ్మేంద్ర స్వామి సమేత గోవింద మాంబా కళ్యాణోత్సవం చేశారు. శ్రీహరి భజన బృందం వారిచే భజనలు, కాంచు దూలెప్పచే సత్సంగ ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహించారు.

కిటకిటలాడుతున్న తిమ్మమ్మ మర్రిమాను

విశాలాంధ్ర-ఎన్ పి కుంట: ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిమ్మమ్మ మర్రిమాను సన్నిధిలో మహాశివరాత్రి జాగరణ మహోత్సవాలను శుక్రవారం తిమ్మమాంబ సన్నిధిలో వైభవంగా నిర్వహించారు. తిమ్మమాంబ పుట్టినింటివారు మహాశివరాత్రి పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేకంగా జ్యోతులు బాణాలు బట్టి పూజలు చేయడం జరిగింది. తిమ్మమాంబ సన్నిధిలో రాత్రి అమ్మవారి జీవిత చరిత్రను బుర్రకథ రూపంలో భక్తులకు వినిపించారు. ధనియాన్ చెరువు భైరవేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భైరవేశ్వర స్వామి ఆలయం వద్ద అన్నదానం చేశారు. రాత్రికి చెక్క భజనలు ఆర్కెస్ట్రా కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని శివాలయంలో శివ పార్వతుల కళ్యాణం, రాత్రి శివాలయం వద్ద భజన బృందాలసే భజనలు నిర్వహించారు.

శోభాయమానం శివపార్వతుల కల్యాణం

విశాలాంధ్ర లేపాక్షి : లేపాక్షిలో వేదమంత్రాల నడుమ శివపార్వతుల కల్యాణోత్సవం ఆలయ కమిటి చైర్మన్ కరణం రమానందన్, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి పర్యవేక్షణలో వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శివపార్వతుల కల్యాణోత్సవం విశిష్టతను గురించి ఆగమికులు సునీల్ శర్మ భక్తులకు వివరించారు. రుద్రహోమం, వృషభ వాహనోత్సవం, సాయంత్రం నాలుగు యామముల పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు ఆలయంలో పోటెత్తారు. దీపాలను వెలిగించి భక్తిని చాటుకున్నారు.

గోరంట్లలో ....

నేడు లేపాక్షి లో బ్రహ్మరథోత్సవం.. శివరాత్రి పండుగను పురస్కరించుకొని లేపాక్షి లో శనివారం మధ్యాహ్నం శివపార్వతుల బ్రహ్మరథోత్సవం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ రమానందం తెలిపారు. ఇప్పటికే ఏర్పాట్లు అన్ని పూర్తి అయ్యాయని ఆయన తెలిపారు..

గోరంట్లలో భారీ విగ్రహ ప్రదర్శన

విశాలాంధ్ర, గోరంట్ల : గోరంట్ల ఉప సర్పంచ్ వైసీపీ సీనియర్ నాయకులు రాజారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు, కేరళ, తమిళనాడు నుండి తెప్పించిన ప్రత్యేకతలో శివుడి విగ్రహాన్ని ప్రత్యేక అలంకరణలో గ్రామోత్సవం నిర్వహించారు, వివిధ రకాలబొమ్మలు సాంస్కృతిక కళా ప్రదర్శనలు, దామ రోడ్డు శ్రీ అయ్యప్పస్వామి, శివాలయం దేవాలయా లను వద్దనుండి ఊరేగింపు ముత్యాల పల్లకిలో ఊరేగింపు, కళాకారుల బృందాలచే ప్రత్యేక కార్యక్రమాలను కనులవిందు చేశాయి. పట్టణంలోని భక్తులు మహిళలు యువకులు ప్రతి ఒక్కరూ తరలివచ్చారు. కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

మడకశిరలో కాంగ్రెస్ జెండా ఎగురావేద్దాం ...

విశాలాంధ్ర-అగళి/గుడిబండ : రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కె సుధాకర్‌ను గెలిపించుకొని మడకశిరలో పార్టీ జండాను ఎగురావేయాలని సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి పిలుపునిచ్చారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మడకశిర మండలం గోవిందపురం పంచాయతీలో అయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. శ్రీ కావేలమ్మ దేవికి ప్రత్యేక పూజలు చేయించారు. మడకశిర కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే.సుధాకర్ గెలుపే లక్ష్యంగా గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళారు. నియోజకవర్గం లో ఎక్కడ చూసిన కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కనపడుతున్నాయని ఈ పదేళ్లలో నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగ లేదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంజునాథ్, బిఎన్ మూర్తి,ప్రభాకర్ రెడ్డి, విశ్వనాథ్ పాల్గొన్నారు.

కదిరిలో 3వసారి వైసీపీదే గెలుపు

విశాలాంధ్ర-కదిరి: కదిరిలో ముచ్చటగా 3వ సారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించటంతో పాటు ముచ్చటగా మూడోసారి జెండా ఎగరవేస్తామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కదిరి వైసీపీ కార్యాలయంలో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్‌ను కలిసిన అనంతరం మాట్లాడుతూ నియోజక వర్గంలో మంచి వ్యక్తిని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభ్యర్థిగా ప్రకటించారని తెలిపారు. జగనన్న పాలనలో విద్యా వైద్యం కోసం కోట్లాది రూపాయలు విడుదల చేసారని తెలిపారు. ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి, సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

భక్తి భావాన్ని పెంచుకోవాలి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర ధర్మవరం: ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకున్నప్పుడే జీవితం సుఖవంతమవుతుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని శివానగర్లో అతి పురాతమైన శ్రీ బచ్చు నాగంపల్లి కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో రథోత్సవం కదువైభవంగా సాగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేశారు. శివనామ స్మరణతో ధర్మవరం పట్టణం పులకరించింది. వేలాదిమంది భక్త జన సందోహం మధ్య కదిలిన రథాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి దంపతులు లాగారు. కౌన్సిలర్లు రథాన్ని రాగుతూ శివానగర్ లోని దిమ్మిల సెంటర్ వరకు రతాన్ని లాగారు. అర్షద్వానాల మధ్య శివ నామస్మరణతో కార్యక్రమం మార్మోగింది.

సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి దరికి

విశాలాంధ్ర,కదిరి సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందించడమే వైకాపా లక్ష్యమని ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ తెలిపారు. శుక్రవారం కదిరి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో ఇర్ఫాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో ఆయ న మాట్లాడుతూ మేం చేస్తున్న ఎన్నికల ప్రచారంలో జన ప్రభంజనం కనిపిస్తుంటే లోకేష్ శంఖారావం సభ వెలవెలబోయిందన్నారు. టీడీపీ పాలనలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని పంచిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మహమ్మద్ షాకీర్, రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, మాజీ రాష్ట్ర కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు జిలాన్ భాష వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఖాదీ ఆత్మనిర్భర్ .. భారత్‌కు చిహ్నంగా మారింది..

విశాలాంధ్ర-హిందూపురం : ఖాదీ ఆత్మనిర్భర్ భారత్‌కు చిహ్నంగా మారిందని కెవిఐసి. చైర్మన్ మనోజ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం హిందూపురం పట్టణంలోని స్థానిక ఎంజీఎం హై స్కూల్ గ్రౌండ్ నందు మోడీ సర్కార్ కి గ్రాంట్ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు యూనిట్లు పంపిణీ చేశారు. అక్కడ జరిగిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల సెక్టార్, గ్రామీణ ప్రాంతాలలో సాంప్ర దాయ పరిశ్రమలను కాపాడటం గిరిజనులు, కొండ ప్రాంతాలు, ముఖ్యంగా యస్ సి,యస్‌టి, మహిళలతో సహా పేద, చేతివృత్తుల వారి జీవనోపాధిని మెరుగు పరచడం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఖాదీ కళాకారుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం దృఢమైన అంకితభావంతో "వికసిత్ భారత్ అభియాన్ తో" జత చేయుట ద్వారా మెరుగైన జీవనోపాధి, ఉపాధితో ఈ కళాకారులు గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో 32,120 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు చెప్పారు.

గ్రామ ఉద్యోగ వికాస్ యోజన కింద తేనెటీగలతో కూడిన 400 తేనెటీగ పెట్టెలు, 200 ఎలక్ట్రిక్ కుండల తయారి చక్రాలు, 20 పేపర్ ప్లేట్ / బౌల్ మేకింగ్ టూల్ కిట్‌లు, 40 ఎలక్ట్రికల్ టూల్ కిట్‌లు, 40 ప్లంబర్ టూల్ కిట్‌లు, 100 చింతపండు ప్రాసెసింగ్ టూల్ కిట్‌లు, గ్రామోద్యోగ్ వికాస్ యోజన చేతివృత్తుల వారికి పంపిణీ చేశారు.

ప్రతి ఒక్కరు ఖాది ధరించాలి : హిందూపురం రైల్వే స్టేషన్ కమ్యూనిటీ హాల్ నందు వివిధ స్టాల్స్‌ను చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఉద్యమ స్ఫూర్తితో మనం స్వాతంత్ర్యం సాధించుకొని 76 సంవత్సరాలు గడిచిన అనంతరం కూడా మన ఖాదీ ప్రపంచాన్ని ఉత్తేజ పరుస్తూనే ఉన్నదని, హిందూపూరం పట్టణ ప్రజలు ఈ స్టాల్స్‌ను సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సౌత్ జోన్ డిప్యూటీ సీఈవో ఎల్.మదన్ కుమార్‌రెడ్డి, బాంబే జోన్ నల్లముత్తు, బిజెపి నాయకులు రమేష్ రెడ్డి, వి.శంకర్, ఆదర్శ్ కుమార్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 09, మార్చి 2024

మట్టి మాఫియా

▶▶గుంత, బొంత, గుట్ట, వంక వాగు, చెరువు, కుంట కాదేది అక్రమ మట్టికి అనుకూలం

▶▶లక్షల కురిపిస్తున్న మట్టి వ్యాపారం...

▶▶ఎలక్షన్ ముసుగులో అధికారులు...

విశాలాంధ్ర-పరిగి: మట్టి వ్యాపారం అంటే ఎవరైనా చులకనగా చూస్తారు. అయినా మట్టితో వ్యాపారం ఏముంటుందని అనుకుంటారు కానీ పరిగి మండలంలో అదే మట్టి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు తరహాలో బంగారు కాసులు కురిపిస్తుంది. ఇటుక బట్టీలకు, లేఔట్లలో గుంతలు పూడ్చేందుకు, ఇంటిపాయాలకు, ఇతరత్రా రోడ్డు పనులకు మట్టి అవసరాన్ని బట్టి ఈ మట్టి మాఫియా వ్యాపారం మొదలు పెడుతుంది. ఒకప్పుడు ఎద్దుల బండిమీద, తర్వాతి కాలంలో ట్రాక్టర్లు పైన ఇప్పుడు అవన్నీ కాదని ఏకంగా టిప్పర్లే వచ్చేసాయి. రాత్రికి రాత్రే ఎన్ని వందల టిప్పర్లు కావాలన్నా ఏర్పాటు చేయడానికి ప్రత్యేక బృందాలు పరిగి మండలంలో ఉన్నాయి. కనుసైగా చేస్తే చాలు రాత్రికి రాత్రే కావలసినంత మట్టి నీ దగ్గరికి వస్తుంది.రాత్రి,పగలు ఎవరు అడ్డం వచ్చిన తొక్కుకుంటూ పోయి మట్టి తోలేస్తున్నారు. మొన్నటి వరకు మట్టి రాయాల్టీ వసూలు చేసిన సంస్థ కూడా చేతులెత్తేయడంతో అక్రమార్కులకు అడ్డు అదుపు లేకుండా పోయింది. స్థానికంగా ఉన్న అధికారులను మభ్యపెట్టి మాయ చేసి మట్టి తోలేస్తున్నారు.ఎక్కడ గాని ఒక టిప్పర్ మట్టికి అనుమతి లేదు. అయినా కూడా ఏకంగా చెరువులో హిటాచీలు,జెసిబి లు పెట్టి రాత్రికి రాత్రి మట్టి తోలుతుంటే పట్టించుకునే నాథుడు లేడు,

ప్రశ్నించేవాడు లేడు. పై అధికారులు ఎన్నికల హడావుడిలో ఉంటే కింద స్థాయి అధికారులు మాత్రం తాత్కాలికంగా ఉంటాం కదా మాకెందుకులే అని నిర్లక్ష్యంతో వదిలేయడంతో మట్టి మాఫియా అడ్డు అదుపు లేకుండా రెచ్చిపోతుంది అని స్థానిక ప్రజలు వాపోతున్నారు.ఎక్కడ ఖాళీ స్థలం కనబడ్డా రాత్రికి రాత్రే గుంతలమైపోతున్నా కూడా చీమ కుట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ భూమ లేక పట్టా భూమా అన్నది కాదు ఇక్కడ విషయం మట్టి ఉందా లేదా అన్నదే ముఖ్యం.గద్దల్ల వాలి రాత్రికి రాత్రి 20 30 అడుగుల లోతైన గుంతలు తోడి రాత్రికి రాత్రి మట్టి దోపిడీ చేస్తున్నారు. పక్కనున్న పొలాల వారు మొరపెట్టుకున్న అభ్యర్థించిన ఈ గ్యాంగ్ ముందు ఆటలు సాగవు మట్టి తోలందే నోటికి ముద్ద దిగదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి పట్టించుకోకపోతే మట్టి మాఫియా మరింత రెచ్చిపోయే అవకాశం ఉంది. ఇలాంటి సమయంలోనే అధికారులు తమ యొక్క అధికారాన్ని ఉపయోగించి ప్రజలను రక్షించవలసిన బాధ్యత ఉంది. చెరువులలో నిబంధనలకు వ్యతిరేకంగా అనుమతులు లేకుండా చెరువులకే ముప్పు కలిగించే విధంగా మట్టితోలేస్తున్నారు అధికారులు స్పందించకపోతే కంచే చేను మేసిన చందంగా ఉంటుంది.

వైసీపీ నుండి జనసేనలోకి చేరిక

విశాలాంధ్ర - బొమ్మనహాల్ : బొమ్మనహాళ్ మండలంలోని కొలగనహళ్లి గ్రామం నుండి వైసీపీ నుండి జనసేన పార్టీలోకి శుక్రవారం 30 కుటుంబాలు చేరాయి. జనసేన పార్టీ రాయదుర్గం నియోజకవర్గం ఇంచార్జ్ మంజునాథ్ సమక్షంలో వైసీపీ నుండి జనసేన పార్టీలోకి చేరారు దీంతో మంజునాథ్ జనసేన కండువా వేసిపార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. జయరాం, ప్రసాద్, హనుమంతరెడ్డి, హరికృష్ణ, గంగాధర, ధనంజయ, గోవిందు, అంజి, జగదీష్ తదితరులు వైసీపీ నుండి జనసేనలోకి చేరారు. వైసీపీ సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలోకి చేరినట్టు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ శివరాజ్, టిడిపి యూత్ అధ్యక్షులు నవీన్, జనసేన మండల ఉపాధ్యక్షుడు సికిందర్ లోకేష్, కార్యకర్తలు రమేష్ శివరామ, సదానంద ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మసీదులలో పారిశుద్ధ్య పనులకు విరాళం

విశాలాంధ్ర-ఉరవకొండ : పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని. ఉరవకొండ పట్టణంలో ఉన్న ఏడు మసీదులలో పారిశుధ్య పనులు నిర్వహణకు సంబంధించి ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, ఆయన సోదరుడు పయ్యావుల శ్రీనివాసులు రూ.1.05 లక్షల రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఒక్కో మసీదుకు 15వేలు రూపాయలు చొప్పున విరాళం యొక్క నగదును శుక్రవారం టిడిపి మైనార్టీ నాయకులు మసీదుల యొక్కము తవలిల కు అందజేశారు. మసీదుల యొక్క పారిశుధ్య నిర్వహణకు పయ్యావుల సోదరులు విరాళాలు ఇవ్వడం పట్ల మైనార్టీ సోదరులు హర్షం వ్యక్తం చేశారు.

ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన లయన్స్ క్లబ్

విశాలాంధ్ర-ఉరవకొండ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఉరవకొండ లయన్స్ క్లబ్ సభ్యులు శుక్రవారం పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఒంటరి మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం నడపడానికి రెండు కుట్టు మిషన్లను పంపిణీ చేసినట్లు లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు.

శ్రీధర్ ను పరామర్శించిన మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కూడేరు: కూడేరు మండలం పి.నారాయణపురం మాజీ సర్పంచ్ శ్రీధర్ భార్య ఇటీవల మృతి చెందారు. దింతో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, సమన్వయకర్త విశ్వేశ్వరరెడ్డి, మాజీ మంత్రి, అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త శంకర నారాయణలు శుక్రవారం శ్రీధర్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. బాధ పడవద్దని ధైర్యంగా ఉండాలని సూచించారు. వారి వెంట ఎంపీపీ నారాయణరెడ్డి, సర్పంచ్ హనుమంత రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి , నేతలు మాధవరెడ్డి ,రామాంజనేయులు, హరీష్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలని వినతి

విశాలాంధ్ర-కొత్తచెరువు: హిందూపురం ఎంపీ గాని పుట్టపర్తి ఎమ్మెల్యే గాని ఈ రెండిటిలో ఏదో ఒకటి కాంగ్రెస్ పార్టీ టికెట్ మైనార్టీ తరఫున తనకు కేటాయించాలని, పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలను, మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ బెల్లం నజీర్ కోరారు. ఇటీవల పార్టీ టికెట్ కోసం దరఖాస్తులు చేసుకున్నారు. దీనితో విజయవాడలోనే పిసిసి కార్యాలయంలో అధ్యక్షురాలు ను కలిసి తమ వివరాలను ఆమెకి అందజేశామన్నారు. పార్టీ కోసం తాను కష్టపడి పనిచేస్తున్నానని తన సేవలను గుర్తించి తనకు టికెట్ కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోహన్, బాబావాలి, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - యాడికి : వాహనం నడిపే ప్రతి వ్యక్తి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్ ,ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ ,ఫిట్నెస్ సర్టిఫికెట్లు తప్పనిసరిగా ప్రతి వాహనదారుడు కలిగి ఉండాలని సిఐ నాగార్జున రెడ్డి శుక్రవారం తెలిపారు. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని,కారు ఇతర పెద్ద వాహనాలు డ్రైవింగ్ చేయువారు తప్పనిసరిగా సీటు బెల్టు ప్రయాణికు లను తీసుకెళ్ళు వాహనదారులు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. నియమ నిబంధనలు పాటించని యెడల మోటార్ వాహన చట్టం మరియు ఐపీసీ ప్రకారము కఠినమైన చర్యలు తీసుకోబడునని సిఐ నాగార్జున రెడ్డి హెచ్చరించారు.

వీర నారాయణుడి పరష ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల పరిధిలోని సంకేపల్లి సమీపంలో శనివారం జరిగే వీర నారాయణ స్వామి పరష ఏర్పాట్లను ముదిగుబ్బ సిఐ యతీంద్ర శుక్రవారం పరిశీలించారు. స్వామి చుట్టూ తిరిగే వాహనాల రద్దీ,ఎద్దుల బండ్లు,ట్రాక్టర్లు తదితర వాహనాలను జాగ్రత్తగా తిప్పాలని తెలిపారు.పరసప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ముదిగుబ్బ మండల అధ్యక్షుడు గొడ్డు మరి ఆదినారాయణ యాదవ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రారంభమైన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర - అగళి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో శుక్రవారం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అగళి ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. మూడు రోజులు పాటు జరిగే క్రీడాపోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా 30000 రూపాయలు ట్రోఫీని రొల్ల జడ్పిటిసి సభ్యులు అనంతరాజు బహుకరిస్తారని, ద్వితీయ బహుమతిగా అగళి జడ్పిటిసి సభ్యులు ఉమేష్ 15000 రూపాయలు ట్రోఫీని బహుకరిస్తారని తృతీయ బహుమతిగా 10000 రూపాయలను మడకశిర తాలూకా గ్రీన్ భారత్ ఫౌండేషన్ అధ్యక్షులు కోడిపల్లి కామరాజు అందజేయనున్నారు మొదటి రోజు శుక్రవారం నిర్వహించిన క్రికెట్ పోటీలలో రామాపురం, కోడి పల్లి మధు డి, అగళి, ఉల్లేకేర, ఇరిగేపల్లి, తదితర గ్రామాల క్రీడాకారులు పోటీలో తలపడ్డారు.రామనపల్లి గ్రామానికి చెందిన మంజునాథ్ కాంతరాజు లు క్రీడాకారులకు భోజనాలు సమాకుర్చగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్,ఫర్నిచర్ షామియానా ఏర్పాటు చేశారు. జడ్పిటిసి సభ్యులు ఉమేష్ సర్పంచ్ లక్ష్మమ్మ హనుమంతరాయప్ప ఎంపిటిసి సభ్యులు నాగోజప్ప రంగమ్మ,తదితరులు పాల్గొన్నారు,

విశ్వేశ్వర రెడ్డికి మద్దతుగా ప్రచారం

విశాలాంధ్ర-ఉరవకొండ: మండలంలోని నింబగల్లు గ్రామంలో వైయస్సార్సీపి ఎస్సి విభాగం నాయకులు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన మంచిని వివరించారు. అభివృద్ధి.. సంక్షేమం కావాలంటే వైస్సార్సీపీ ఉరవకొండ సమన్వయకర్త వై. విశ్వేశ్వరరెడ్డిని, ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణను వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎస్సి విభాగం నాయకులు వెలిగొండ ఓబయ్య, పెద్ద ముస్టూరు గోవిందు, చిన్న ముస్టూరు అశోక్,ఇంద్రవతి సుంకన్న, రాకెట్ల ఓబయ్య, మూలగిరిపల్లి రామాంజనేయులు, బసవరాజు, ఉరవకొండ విజయ్, శ్యామ్, మంజు, తదితరులు పాల్గొన్నారు.

చాయ్ దునియా సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ నందు 44వ జాతీయ రహదారి పక్కన కృష్ణ దేవరాయ వై జంక్షన్ నందు శుక్రవారం నూతనంగా చాయ్ దునియా సెంటర్ ను ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సవితమ్మ చేతుల మీదుగా పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. చాయ్ దునియా సెంటర్ ను నరేష్ నిర్వహిస్తున్నారు. ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ పెనుకొండ పట్టణంలో మంచి కాఫీ టీ సెంటరు టిఫిన్ సెంటర్ లేక ఇక్కడికి వచ్చే వారు ఇబ్బంది పడుతున్నారని ఇక్కడ మంచి రుచికరమైన టిఫిన్ కాఫీ టీ ఐస్ క్రీములు కలిగి ఉండడం వలన మంచి వ్యాపారం అభివృద్ధి చెందుతుందని ఆమె ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి నారాయణస్వామి ,వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, విశ్రాంతఎంఈఓ శ్రీరాములు, మాధవ నాయుడు, కరెంటు సీనా, పట్టణ ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొని ఆశీర్వదించారు.

హర్ గర్ సోలార్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - అగళి : కేంద్ర ప్రభుత్వం లోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హర్ గర్ సోలార్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మడకశిర మండలం బుల్లసముద్రం లోని పోస్ట్ ఆఫీసు దగ్గర భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం శ్రీ నరేంద్ర మోడీ గారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హర్ గర్ సోలార్ పథకాన్ని సంబంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ పోస్టల్ డిపార్ట్మెంట్ హెడ్ మార్కండేయ సూచనతో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రాధిక ఈ. డి. డి. పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనునిత్యం సామాన్య పేద మధ్యతురగతి ప్రజల కోసం నిత్యం ఏదో ఒక వినూత్నమైన పథకాలతో ప్రజలకు లబ్ధి చేకూర్చేలా పనిచేస్తుంది ఇందులో భాగంగా ప్రధానమంత్రి సూర్యోదయ యువజన పథకం మొదటి విడతగా దేశవ్యాప్తంగా కోటి గృహాలకు ఈకార్యక్రమాన్ని అమలు పరస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పోస్టల్ స్టాఫ్ ద్వారా కరెంట్ బిల్లు ఫోన్ నెంబర్ ద్వారా రిజిస్టర్ చేసారు.ఈ పథకం ద్వారా ప్రతి ఒక్క ఇంటి సిమెంటు పైకప్పు పైన సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.సామాన్య పేద మధ్యతరగతి ప్రజలకు విద్యుత్ చార్జీలు కట్టే బాధ తగ్గుతుందన్నారు.ఒకసారి ఇన్స్టాల్ చేస్తే 25 సంవత్సరాలు వరకు పనిచేస్తాయన్నారు.40శాతం సబ్సిడీతో హర్ గర్ సోలార్ పథకాన్ని అందిస్తుందన్నారు. ప్రజలకు అవసరం కన్నా ఎక్కువ ఉత్పత్తి అయిన కరెంటును ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఉత్పత్తి అయిన విద్యుత్ను కొనుగోలు చేస్తుంది కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపిగ్రామబూత్ ఇంచార్జ్ హచ్ రవీంద్రఎస్.ఎన్.హనుమంతు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఆయకట్లకు తాంబూలం అందజేసిన బొంబాయి

విశాలాంధ్ర-యాడికి: శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామ పెద్దలతో మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ బొంబాయి రామిరెడ్డి ఆలయంలో సమావేశమయ్యారు. ఆలయ ప్రధాన అర్చకులు హరి స్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్ చేతుల మీదుగా బ్రహ్మోత్సవాల్లో పాల్గొనున్న ఆయకట్టు వారికి తాంబూలాలు సమర్పించి వారికి కేటాయించిన పనులను వారు సక్రమంగా నిర్వహించి బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా పూర్తి చేయాలని వారు కోరడం జరిగింది. .ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, ఆలయ ధర్మకర్త, ఆలయ పూజారి హరిస్వామి, ఆలయ కమిటీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు బొంబాయి బ్రదర్ వెంకట నాయుడు, పొంతల కిట్టయ్య, గుంత తిరుపతి, అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామమోహన్, పామిశెట్టి నాగరాజు, చిట్టెం రెడ్డి బాలిరెడ్డి, కోట చౌదరి వాహన సేవకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - రొళ్ల : మండల పరిధిలోని రొళ్ల కొండ గ్రామ సమీపంలో ఉన్న శివాలయం దేవాలయంలో ఈశ్వరునికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ఆలయ ఆవరణంలోని భక్తులు శివనామస్మరణలతో మారుమోగాయి భక్తులు వేకువ జాము నుంచే ఉపవాస దీక్షలతో భోళాశంకరుడికి అభిషేకాలు నిర్వహించుకున్నారు.శివరాత్రి పర్వదినం సందర్భంగా పలు ఆలయాల్లో రుద్రాభిషేకాలు,ప్రత్యే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

శివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాలలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలోనూ పట్టణ ప్రాంతాలలోను శుక్రవారం శివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాలలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు పట్టణంలోని ఐముక్తేశ్వర స్వామికి దేవాలయము నందు కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం నందు బోగ సముద్రం చెరువులో వెలిసినటువంటి మహా జ్ఞాన యోగేశ్వర మూర్తి ప్రతిమ నందు ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ రాత్రికి జాగరణ సందర్భంగా భజనలు పూజా కార్యక్రమాలు నిర్వహించబడునని అలాగే అలాగే గ్రామీణ ప్రాంతము నందు చంద్రగిరి గ్రామం నందు వెలసిన శ్రీగిరి మహేశ్వరి శక్తిపీఠం నందు అధ్యక్షులు దేవేంద్ర స్వామి ఆధ్వర్యంలో అలాగే కురుభవాండ్లపల్లి గ్రామం నందు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శివపార్వతులను చిత్రపటాలను ఊరేగింపు నిర్వహించారు వైస్ ఎంపీపీ రామాంజనేయులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.